- పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌కు పదేండ్ల జైలు
- ఇల్లుకొంటే భార్య ఫ్రీ.. చైనాలో ఓ సంస్థ ఆఫర్
- అవినీతి సూచీలో భారత్‌కు 93వ ర్యాంకు
- డీ-రిజర్వేషన్‌పై వెనక్కి తగ్గిన యూజీసీ
- ప్రాజెక్టుల అప్పగింతపై రేపు కేఆర్‌ఎంబీ భేటీ

..లోపలి పేజీల్లో

మన రాష్ట్రం మన పత్రిక

నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

ఎమ్మెల్యేగా కేసీఆర్ ప్రమాణం రేపు

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు ఆహ్వానం

›2

బుధవారం WEDNESDAY 31.1.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 + 8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం Pages: 14 + 8 Pages NIPUNA supplement | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 216 ‖ వెల (Price) రూ.6.50 | పంచమి

బుధవారం, సూర్యోదయం: 6-48, సూర్యాస్తమయం: 6-10. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం హేమంత రుతువు పుష్య మాసం కృష్ణ పక్షం తిథి: పంచమి ఉదయం 11-37 వరకు, తదుపరి షష్ఠి. నక్షత్రం: హస్త రాత్రి 1-08 వరకు. వర్జ్యం: ఉదయం 7-34 నుంచి ఉదయం 9-22 వరకు. రాహుకాలం: పగలు 12-29 నుంచి పగలు 1-54 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-06 నుంచి పగలు 12-52 వరకు. అమృతకాలం: సాయంత్రం 6-22 నుంచి రాత్రి 8-18 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

ఎగువన ఎండబెట్టి.. దిగువకు పారకం!

మంత్రి కోసం ఎస్సారెస్పీ స్టేజ్ -1 ఆయకట్టు పణం.. టెయిలెండ్ మాటున జలాల తరలింపు

ఎగువ డిస్ట్రిబ్యూటరీలకు నామమాత్రంగానే నీళ్లు

అది కూడా కాలువ సగం పరిధి మేరకే విడుదల

అవీ అందని దుస్థితి.. రైతాంగానికి బోర్లే దిక్కు

ఇప్పటికే ప్రజాప్రతినిధుల ఒత్తిడి మేరకు

ఎల్లంపల్లి నుంచి ఎల్ఎండీకి ఆపై స్టేజ్-2కు..

మరో రెండు వారాలకు మాత్రమే నీటి నిల్వలు

ఎత్తిపోసుకునే అవకాశమున్నా సర్కారు చోద్యం

నీళ్లు ఇవ్వలేక తలలుపట్టుకొంటున్న అధికారులు

ఎస్సారెస్పీ ఆయకట్టు ప్రశ్నార్థకంగా మారే దుస్థితి

హైదరాబాద్, జనవరి 30 (నమస్తే తెలంగాణ): సాగునీటి శాఖ మంత్రి ఇలాకా కోసం ఎస్సారెస్పీ 1 ఆయకట్టును పణంగా పెడుతున్నారు. టెయిల్ టు హెడ్ మాటున జలాలను సూర్యాపేటకు తరలించుకుపోతున్నారు. స్టేజ్ 1 డిస్ట్రిబ్యూటరీలకు నామమాత్రంగా జలాలను విడుదల చేస్తూ స్టేజ్ 2కు పూర్తిస్థాయిలో నీళ్లను మళ్లిస్తున్నారు. దీంతో ఎగువన ఉన్న ఆయకట్టు రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. మరోవైపు మరో రెండు వారాలకు మించి సాగు నీళ్లు ఇవ్వలేని పరిస్థితి నెలకొన్నదని అధికారులు వెల్లడిస్తున్నారు. మరోవైపు కాళేశ్వరం ద్వారా జలాలను ఎత్తిపోసుకొనే అవకాశమున్నా ప్రభుత్వం మాత్రం చోద్యం చూస్తున్నది. వెరసి ఎస్సారెస్పీ ఆయకట్టు మొత్తంగా ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారే దుస్థితి నెలకొన్నది. ఎస్సారెస్పీ స్టేజ్ 1లో అంటే ఎల్ఎండీకి ఎగువన అంటే ఎస్సారెస్పీ నుంచి కాకతీయ ›3వ పేజీలో

ఒక్క మల్కకు మడికూడా తడవలే..

పోయినేడు కాలువ నిండుగా పారింది. వారానికో మల్క ఇడ్సిన్రు. 5ఎకరాల భూమిలో పత్తి పీకి మక్క వేసుకునేటోన్ని. ఈ యేడు నీళ్లు ఒక్క మల్కనే ఇచ్చిన్రు. అది నాల్రోజులె. కాలువ సుత పూర్తిగ తడవకముందే బంద్ చేసిన్రు. మళ్ల నీళ్లు ఇచ్చేది లేదంటుండ్రు. అందుకు ఈ యేడు మక్క సుత వెయ్యలే.

-గంటి శంకర్, రేగొండ

వరికి కాండం తొలిచే పురుగు

రాష్ట్రవ్యాప్తంగా పంటకు తీవ్ర నష్టం

ఆందోళన వద్దంటున్న శాస్త్రవేత్తలు

సరైన యాజమాన్య పద్ధతులే మేలు ›3

బొమ్మకూర్ నుంచి నీటి విడుదల

ఎర్రకుంట తండాకు చేరిన గోదావరి జలాలు

'నమస్తే తెలంగాణ' ఎఫెక్ట్ ›3

గత ప్రభుత్వం భూములివ్వలే..

2010 నుంచి నావికాదళం రాష్ట్రం ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నప్పటికీ.. పర్యావరణ అనుమతులు, క్లియరెన్స్‌లన్నీ వచ్చినప్పటికీ గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా భూముల కేటాయింపు ముందుకు సాగలేదు.

-ఈ నెల 24న సీఎం రేవంత్‌రెడ్డి

గత ప్రభుత్వమే అంతా చేసింది..!!

వికారాబాద్‌లోని దామగుండం అడవుల్లో రాడార్ కేంద్రం ఏర్పాటు ప్రక్రియ మొత్తం బీఆర్ఎస్ హయాంలోనే జరిగింది. మా చేతిలో నుంచి ముందుకు వెళ్లలేదు. మొత్తం ప్రక్రియను బీఆర్ఎస్ ప్రభుత్వమే చేస్తే మేం ఆఖరి ఫైల్‌ను మాత్రమే అందించాం. మాకేం సంబంధం లేదు.

-కొండా సురేఖ, రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి.

దామగుండంపై కొండంత అబద్ధం

రాడార్ కేంద్రంపై కండ్లకు గంతలు

బీఆర్ఎస్ ప్రభుత్వమే కారణమని మంత్రి అభాండాలు

వీఎల్ఎఫ్‌పై 2010 సెప్టెంబర్ 7న రాష్ట్రానికి నౌకాదళం లేఖ

దామగుండంలో రాడార్ కేంద్రం పెడతామని వెల్లడి

2014 జనవరి 15న 1,174 హెక్టార్ల భూమి కేటాయింపు

రెండు సందర్భాల్లోనూ అధికారంలో ఉన్నది కాంగ్రెస్సే

రాడార్ కోసం ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి సంతకాల సేకరణ

అయినా బీఆర్ఎస్ ప్రభుత్వంపై నిందలేసిన కొండా సురేఖ

హైదరాబాద్, జనవరి 30 (నమస్తే తెలంగాణ): వికారాబాద్ జిల్లాలోని దామగుండం అటవీ ప్రాంతంలో నౌకాదళ వీఎల్ఎఫ్ రాడార్ కేంద్రం ఏర్పాటు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పిల్లిమొగ్గలు వేస్తున్నది. అబద్ధాలు, అర్ధ సత్యాలతో వాస్తవాలను పక్కదోవపట్టించేందుకు రాష్ట్ర అటవీ, పర్యావరణశాఖ మంత్రి కొండా సురేఖ ప్రయత్నిస్తున్నారు. మంగళవారం సచివాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ వీఎల్ఎఫ్ రాడార్ కేంద్రం ఏర్పాటుకు అనుమతులు ఇచ్చింది, భూములు కేటాయించిందంతా ›11వ పేజీలో

డీజీపీ రవిగుప్తాకు వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్సీ ఎల్ రమణ, యాదాద్రి భువనగిరి జడ్పీ చైర్మన్ సందీప్‌రెడ్డి, బీఆర్ఎస్ నేతలు రావుల శ్రీధర్‌రెడ్డి, శానంపూడి సైదిరెడ్డి, సీహెచ్ రాకేశ్ తదితరులు

రాష్ట్రంలో కాంగ్రెస్ దౌర్జన్యకాండ!

బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, శ్రేణులపై కాంగ్రెస్ నేతల దాడులు

యాదాద్రి జడ్పీ చైర్మన్‌పై దాడి ఘటనలో పోలీసుల ప్రేక్షకపాత్ర

వారిపై కఠినచర్యలు తీసుకోవాలని డీజీపీకి బీఆర్ఎస్ నేతల వినతి

తగిన రక్షణ ఇవ్వలేకపోతే.. తీవ్ర ప్రతిస్పందన తప్పదని హెచ్చరిక

హైదరాబాద్, జనవరి 30 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక బీఆర్ఎస్ శ్రేణులపై కాంగ్రెస్ నాయకుల దాడులు నిత్యకృత్యంగా మారాయని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. రక్షణ కల్పించాల్సిన పోలీసులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. దాడులకు పాల్పడుతున్న కాంగ్రెస్ నాయకులపై చర్యలు తీసుకోకపోతే ప్రతిచర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ మేరకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎల్ రమణ, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, యాదాద్రి భువనగిరి జిల్లా జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి సహా పలువురు బీఆర్ఎస్ నాయకులు డీజీపీ రవిగుప్తాకు మంగళవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ నాయకులు కక్ష సాధింపు ధోరణితో వ్యవహరిస్తున్నారని అన్నారు. ఆయా ప్రాంతాల్లోని బీఆర్ఎస్ నాయకులపై దాడులు ›2వ పేజీలో

నియామకాలు మావి హడావుడి వారిది

వంట అయినంక గరిటె తిప్పినట్టుగా కాంగ్రెస్ వైఖరి

బీఆర్ఎస్ హయాంలోనే తుదిదశకు నర్సుల నియామకం

కేసీఆర్ ప్రభుత్వం పూర్తిచేసిన ఉద్యోగాల భర్తీని తన ఖాతాలో వేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఆరాటం

చేయని పనులకు డబ్బా కొట్టుకోవడం మానేసి ఉద్యోగ నోటిఫికేషన్లపై సర్కారు దృష్టిపెట్టాలి: హరీశ్‌రావు

మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డుకు అభినందన

హైదరాబాద్, జనవరి 30 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర ప్రభుత్వం స్టాఫ్ నర్సులకు నియామక పత్రాలు అందజేసే కార్యక్రమం 'వంట అయినంక గరిటె తిప్పినట్టు' ఉన్నదని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. ఉద్యోగ భర్తీ ప్రక్రియను బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం నియామక పత్రాల పేరుతో హడావుడి చేస్తున్నదని మంగళవారం ఒక ప్రకటనలో ఎద్దేవా చేశారు. ఫిబ్రవరి 1న గ్రూప్-1 నోటిఫికేషన్ ఇస్తామని ప్రచారం చేసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. ఆ హామీ నుంచి విద్యార్థుల దృష్టిని మరల్చేందుకే ముందురోజు స్టాఫ్ నర్సులకు నియామకపత్రాల జారీ కార్యక్రమాన్ని ఆర్భాటంగా నిర్వహిస్తున్నదని దుయ్యబట్టారు. చేయని పనులకు డబ్బా కొట్టుకొనే బదులు, ఎన్నికల హామీల అమలుపై శ్రద్ధ చూపాలని హితవు పలికారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 5,204 స్టాఫ్ నర్స్ ›2వ పేజీలో

ఇస్మార్ట్ 'చిప్'!

మనిషి మెదడులో అధునాతన చిప్

మొదటిసారిగా అమర్చిన ఎలాన్ మస్క్ కంపెనీ

బ్రెయిన్-కంప్యూటర్ ఇంటర్‌ఫేస్‌తో విధులు

శారీరక, మానసిక సమస్యలకు మేలైన పరిష్కారం

పక్షవాతం, పార్కిన్‌సన్స్ వంటి రోగాలకూ చెక్!

న్యూయార్క్, జనవరి 30/(స్పెషల్ టాస్క్ బ్యూరో): రామ్ కథానాయకుడిగా, దర్శకుడు పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన 'ఇస్మార్ట్ శంకర్' సినిమా చూశారా? ఆ చిత్రంలో హీరో మెదడులో ఓ చిప్‌ను అమరుస్తారు. సినిమాలో ఆ దృశ్యాన్ని చూసి ఇది నిజంగా సాధ్యమా? అని అనుకొన్నవాళ్లు చాలామందే ఉంటారు. అయితే, నిజ జీవితంలో ఆ ఫీట్‌ను చేసి చూపించింది అమెరికా స్టార్టప్ కంపెనీ న్యూరాలింక్. మనిషి మెదడులో తొలిసారిగా బ్రెయిన్ చిప్‌ను అమర్చి చరిత్ర సృష్టించింది. అంతేకాదు.. ఈ చిప్ ద్వారా మెదడుకు, కంప్యూటర్‌కు నేరుగా అనుసంధానం చేసే దిశగా ప్రయత్నాలు చేసింది కూడా. ఈ మేరకు ›7వ పేజీలో



దేశానికి బీజేపీ ప్రమాదకరం

ప్రభుత్వాలను కూల్చడం ఆ పార్టీ నైజం

ఇచ్చిన హామీల అమలులో ప్రధాని మోదీ విఫలం

బీజేపీ హయాంలోనే అత్యధికంగా రైతు ఆత్మహత్యలు

మణిపూర్ తగలబడినా ప్రధానమంత్రి ఎందుకు వెళ్లలే?

రాజ్యసభ అభ్యర్థుల ఎంపిక బాధ్యత అధిష్ఠానానిదే

2న ఇంద్రవెల్లి సభతో లోక్‌సభ ఎన్నికల ప్రచారం

గాంధీభవన్‌లో మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి ›10

అదే భాష..అదే తీరు

ముఖ్యమంతి హోదాలోనూ మారని రేవంత్ ధోరణి

బీఆర్ఎస్‌పై మరోసారి సీఎం అనుచిత వ్యాఖ్యలు ›10



రేవంత్‌ను బొందపెట్టుడు ఖాయం

అభివృద్ధి చేస్తే అప్పులు కావా? లంకెబిందెలు ఉంటయా?

56 ఏండ్ల మీ కాంగ్రెస్ పాలనలో ఏం చేసిండ్రు?

దమ్ముంటే ఆరు గ్యారెంటీలను అమలు చెయ్యాలె

కాంగ్రెసోళ్లకు ఇక 'మల్లన్న' సినిమా చూపిస్తా.. ›2

రేవంత్‌పై విరుచుకుపడ్డ మాజీమంత్రి మల్లారెడ్డి

రేవంత్‌వి 420 హామీలు: మాజీమంత్రి జగదీశ్‌రెడ్డి

ఎమ్మెల్సీల ప్రమాణానికి హైకోర్టు బ్రేక్

గవర్నర్ కోటాపై ఫిబ్రవరి 8 వరకు యథాతథస్థితి కొనసాగించాలి

హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు

వ్యాజ్యం విచారణలో ఉండగా ఎమ్మెల్సీ నియామకాలా?

హామీ ఇచ్చి ముందుకెలా ›10

వెళ్లారంటూ రాజ్‌భవన్‌కు ప్రశ్న

కోదండరాంను ఇరికించిన రేవంత్

ఎమ్మెల్సీ ఇచ్చినట్టే ఇచ్చి.. 'లీగల్' పెండింగ్‌లోకి.. ›10

హైకోర్టులో కేసు నడుస్తున్నా పదవిని అంటగట్టిన సీఎం

సముద్రపు దొంగలకు సింహస్వప్నం

పైరేట్ల ఆట కట్టిస్తున్న భారత నేవీ.. మూడ్రోజుల్లో 3 నౌకలను రక్షించిన కమాండోలు

వివిధ దేశాల నౌకలను హైజాక్ చేస్తూ చెలరేగుతున్న సముద్రపు దొంగల భరతం పడుతున్నది భారత నేవీ. మన నావికాదళానికి చెందిన మార్కోస్ కమాండోల పేరు వింటేనే పైరేట్లు హడలిపోతున్నారు. మూడురోజులుగా అరేబియన్ సముద్రంలో వీరోచిత ఆపరేషన్‌ను నిర్వహిస్తున్న మన నావికాదళం.. హైజాక్‌కు గురైన మూడు నౌకలను కాపాడింది. 19మంది పాకిస్థాన్, 17మంది ఇరాన్ సిబ్బందిని కాపాడింది. ›7

సొరేన్ భార్యకు సీఎం పగ్గాలు?

నేడు జార్ఖండ్ సీఎంను ప్రశ్నించనున్న ఈడీ

అరెస్టు చేసే పక్షంలో జేఎంఎం ప్లాన్-బీ సిద్ధం!

'అదృశ్యం' తర్వాత రాంచీ చేరుకొన్న హేమంత్ ›7

శివబాలకృష్ణపై సస్పెన్షన్ వేటు

రెరా కార్యదర్శిపై చర్యలు

ఏసీబీ కస్టడీకి అక్రమాస్తుల కేసు నిందితుడు ›10

హెచ్-1బీ రెన్యువల్ అమెరికాలోనే!

అందుబాటులోకి పైలట్ వీసా ప్రోగ్రాం

తొలి దశలో 20 వేల వీసాల పునరుద్ధరణ ›7

భారతీయులు, కెనడియన్లకు ఫస్ట్ చాన్స్

బీజేపీ నేత హత్య కేసులో 15 మందికి ఉరిశిక్ష ›7

కేరళ కోర్టు సంచలన తీర్పు

ఇక రెండే దరఖాస్తులు

మెడికల్ కాలేజీల్లో ప్రవేశంపై ఎన్ఎంసీ కీలక నిర్ణయం

ప్రభుత్వ కాలేజీలకు ఒకటి.. ప్రైవేటుకు మరొకటి

దేశవ్యాప్తంగా అన్ని సీట్లకు ఒకేసారి కౌన్సెలింగ్ ›12

మావోయిస్టుల దాడిలో ముగ్గురు జవాన్ల మృతి ›12

ఛత్తీస్‌గఢ్‌లో మెరుపుదాడి

15 మందికి గాయాలు